# సింగరేణి సీఎండీ బలరామ్‌కు

# ఐఐఐఈ పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు

- సింగరేణి సంస్థ కూడా అత్యుత్తమ పనితీరు అవార్డు బహూ కరణ
- ముస్సోరిలో జాతీయ స్థాయి సీఈవోల సమావేశంలో ప్రదానం




కొత్తగూడెం, జూన్01(కెరటం ప్రతినిధి)

సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్‌కు జాతీయస్థాయి ట్రిపుల్ ఐఇ (ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్) సంస్థ వారు ప్రతిష్టాత్మక పెర్ఫార్మెన్స్ ఎక్సెన్స్ అవార్డు 2024 ను ప్రకటించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీలో శుక్రవారం రాత్రి జరిగిన 24వ జాతీయ స్థాయి చీఫ్



ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ చైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ తరఫున డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్ ఎన్.వి.కె.శ్రీనివాస్ ఈ అవార్డును స్వీకరించారు. ఎన్.బలరామ్ సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపునకు నిత్యం సమీక్షలు నిర్వహించారు. గనుల వారీగా లక్ష్యాల సాధనకు దిశా నిర్దేశం చేశారు. ఆయన చూపిన చొరవతో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ తన చరిత్రలోనే అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గుఉత్పత్తిని, బొగ్గు రవాణాను సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. అంతేకాదు 35,700 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడం జరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఉత్పత్తి కన్నా అధికంగా సాధిస్తూ సరికొత్త రికార్డులు సృష్టించడంతో జాతీయ స్థాయిలో సింగరేణి మంచి పేరు వచ్చింది. ఈ నేపథ్యంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ వారు ఆయనకు వ్యక్తిగతంగా "పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు -2024ను" బహుకరించడం జరిగింది. అలాగే కంపెనీల విభాగంలో అద్భుతమైన పనితీరును కనపరిచిన కంపెనీగా సింగరేణికి పెర్ఫార్మెన్స్ ఎక్సలెంట్ అవార్డును నిర్వాహకులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ నుండి జనరల్ మేనేజర్ (ఎం ఎస్) టి. సురేష్ బాబు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ఎన్ భాస్కర, డీజిఎం(ఐఈ) సిహెచ్ సీతారాంబాబు, ట్రిపుల్ ఐ ఈ గౌరవ కార్యదర్శి ఏవీవీ ప్రసాద్ రాజు పాల్గొన్నారు.సింగరేణి సంస్థ లోని ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషి వల్లనే లక్ష్యాలు సాధించగలిగామని, సింగరేణికి లభించిన అవార్డులు సింగరేణి సంస్థ ఉద్యోగులకు చెందుతాయని, ఈ స్ఫూర్తితో మరింతగా పనిచేస్తూ ఉన్నత లక్ష్యాలు సాధించాలని సి అండ్ ఎండీ ఎన్.బలరామ్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

# ప్రమాదాల నివారణకు ప్రత్యేక భద్రత

# అవగాహన సదస్సు



కొత్తగూడెం, జూన్01(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ లో జూన్ మాసం మరియు భవిష్యత్తులో ప్రాణాంతక ప్రమాదాల నివారణ కోరకు ప్రత్యేక భద్రతా అవగాహన సమావేశంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో గత కొన్ని సంవత్సరాలుగా జూన్ నెలలో జరుగుతున్న ప్రమాదాలను వివరిస్తూ 2024 సంవత్సరంలోని జూన్ నెలని ప్రమాద రహితంగా ఎలాంటి ఫాటల్ యాక్సిడెంట్స్ జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడికి ఉంది అని తెలియజేశారు. ప్రతి ఒక కార్మికుడు నా భద్రత నా బాధ్యత, (ఎటువంటి యాక్సిడెంట్ జరగకుండా పనిచేయడం నా కర్తవ్యం) మై ఏయిమ్ ఈస్ జీరో హార్మ్ అనే నినాదంతో ఎలాంటి చిన్న ప్రమాదానికి చోటు ఇవ్వకూడదని తెలియజేశారు. సింగరేణి సంస్థలో జరిగిన వివిధ రకాల ఫాటల్ ప్రమాదాలను వివరిస్తూ చిన్నచిన్న అజాగ్రత్తల వల్లే ప్రమాదాలు జరిగాయని ప్రతి ఒక్క ఉద్యోగి పని స్థలాలలో అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన పనిని ఎటువంటి యాక్సిడెంట్ జరగకుండా చేయాలని తెలియజేశారు.

గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి సంస్థలో కార్మికులు గని ప్రమాదాల కంటే ఇతరాత్రా ప్రమాదాలు అయినటువంటి రోడ్ యాక్సిడెంట్స్, ఆరోగ్య సమస్యల వల్లే ఎక్కువ మంది చనిపోయారని ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకుండా ప్రతిరోజు వ్యాయామము తప్పక చేస్తూ ఉండాలని అలాగే ఉద్యోగులు విధులకు హాజరయ్యేటప్పుడు మస్టర్ సమయం కంటే ముందుగా బయలుదేరాలని, ఇంటి వద్ద నుంచి ప్రారంభమైనప్పటి నుండి భద్రత అవసరమని మోటార్ వాహనాలపై వచ్చినప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కార్ నందు వస్తున్నప్పుడు తప్పక సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. విధిగా హెల్మెట్ ని ధరించి ప్రయాణించాలని కార్మికులకు సూచించారు. ప్రతి ఒక్క కార్మికుడు ఇంటి నుండి ఏ విధంగా అయితే క్షేమంగా విధులకు హాజరవుతున్నారో అదేవిధంగా ఇంటికి వెళ్లాలని తెలియజేస్తూ ఉత్పత్తితోపాటు రక్షణ కూడా ప్రతి ఉద్యోగికి అవసరమని, గుర్తుంచుకోవాలని ప్రమాదాన్ని గుర్తించి దాని నివారణకి తగు జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు జిఎం సేఫ్టీ కొత్తగూడెం రీజన్ కే.జి. తివారీ, కొత్తగూడెం ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వరరావు, గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, రక్షణ అధికారి ఈ.ఈశ్వరయ్య, ఫిట్ ఇంజనీర్ సిహెచ్. శ్రీనివాస్ మరియు సెక్షన్ ఇంచార్జ్, షిఫ్ట్ ఇంచార్జ్, ఇంజినీర్స్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, గెయిన్ వెల్ స్టాఫ్, మైనింగ్ సిబ్బంది, ఇతర టెక్నికల్ స్టాప్స్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



# గుత్తికోయలకు బాసటగా..

## 6 సోలార్ లైట్లు మరియు 40 వాటర్ డ్రమ్ములు పంపిణీ

కొత్తగూడెం, జూన్01(కెరటం ప్రతినిధి)



సమరిటన్స్ ఫర్ ద నేషన్ ఎన్‌జివో హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో యాష్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో అశ్వరావుపేట మండలంలోని గుత్తి కోయ గ్రామాలైన రేగళ్ల గుంపు, పెద్దమిద్దె, ఉడుముల బండ, మద్యగుంపు గ్రామాల్లో రెండు లక్షల నలభై వేల రూపాయలతో 6 సోలార్ లైట్లు మరియు 40 వాటర్ డ్రమ్ములు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమారిటన్స్ ఫర్ ద నేషన్ సంస్థ సభ్యులు యాష్ ఫౌండేషన్ సంస్థ సభ్యులు, అశ్వరావుపేట పవన్ కళ్యాణ్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.






# క్యాన్సర్ రోగులు

# సానుకూల దృక్పథంతో ఉండాలి

- అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి
- అపోలోలో ప్రపంచ క్యాన్సర్ సర్వైవర్స్ డే
- క్యాన్సర్‌పై విజయం సాధించిన వారికి సత్కారం

హైదరాబాద్, జూన్01(కెరటం ప్రతినిధి)

క్యాన్సర్ రోగులు సానుకూల దృక్పథంతో ఉండాలని అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి తెలిపారు. అపోలో క్యాన్సర్ సెంటర్స్ (హైదరాబాద్), క్యూర్ ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని అపోలో క్యాన్సర్ సెంటర్స్‌లో ప్రపంచ క్యాన్సర్ సర్వైవర్స్ డే నిర్వహించారు. ఆసుపత్రి లాబీలో కేర్‌టేకర్‌లు, క్యాన్సర్ నుంచి బయటపడిన వారు 'విక్టరీ బెల్' ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ రోగులతో నా ప్రయాణంలో ఎంతో మందిని చూశానన్నారు. వాళ్లకు ధైర్యమే కొండంత అండ అన్నారు. ఇది నేను ప్రత్యక్షంగా చూశానన్నారు. ధైర్యమే ముందుకు నడిపిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీత రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం మానవ చైతన్యానికి నిదర్శనమన్నారు. క్యాన్సర్‌తో జీవనం సాగిస్తున్న వారిన అభినందించడం, గౌరవించడం, మద్దతు ఇవ్వడం దీని లక్ష్యమన్నారు. ఇది చికిత్సలో ఉన్న వారికి కూడా స్ఫూర్తినిస్తుందన్నారు. విక్టరీ బెల్ నమ్మకం, విజయానికి చిహ్నంగా నిలబడుతుందన్నారు. క్యాన్సర్‌ను అధిగమించవచ్చని ఇది గుర్తు చేస్తుందన్నారు. సంరక్షకులు, రోగులు అందరికి వందనాలు తెలియజేస్తున్నామని చెప్పారు. క్యాన్సర్‌తో పోరాడడంలో మీ ధైర్యసాహసాలు ఎందరికో స్ఫూర్తిని ఇస్తూ ఉంటాయన్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్‌పై ధైర్యంగా పోరాడినందుకు, చికిత్స పొందుతున్న క్యాన్సర్ రోగులకు స్ఫూర్తిని నింపేందుకు.. క్యాన్సర్‌పై విజయం సాధించిన వారిని సత్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికి బహుమతులు అందజేశారు.